క్లుప్తంగా

వైభవంగా సహస్ర ఘటాభిషేకం



వేదాద్రి(జగ్గయ్యపేట): ప్రముఖ పుణ్యక్షేత్రం యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలోని దత్తత ఆలయమైన పార్వతీ సమేత విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం సహస్ర ఘటాభిషేకాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు 101 కుండల నదీ జలాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేశారు. లోకకల్యాణార్థం పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆషాఢ బహుళ ఏకాదశి సందర్భంగా నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో హేమలతాదేవి, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



సుబ్బాయిగూడెం(పెనుగంచిప్రోలు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాగిస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పాలనకు పలువురు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. గ్రామంలో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో షేక్ బాషా, ఎస్‌కె బాషాతో పాటు మరికొందరు టీడీపీని వీడి విప్ ఉదయభాను సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఉదయభాను కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

గ్రామంలో ఆషాఢమాసం బోనాలు



గుమ్మడిదూర్రు(పెనుగంచిప్రోలు): ఆషాఢ మాసం సందర్భంగా గురువారం గ్రామంలోని పలు ఆలయాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలు సమర్పించారు. కోలాట నృత్యాలతో గ్రామంలో సందడి చేస్తూ బోనాలు చెల్లించారు.

ప్రజలకు జవాబుదారీగా పాలన



కంచికచర్ల/పరిటాల(కంచికచర్ల): మండలంలోని పరిటాల గ్రామ సచివాలయం-2, కంచికచర్ల గ్రామ సచివాలయం-1 పరిధిలో గురువారం జగనన్న సురక్ష గ్రామసభలు సర్పంచులు యద్దనపూడి ఆనందజ్యోత్స్న, వేల్పుల సునీత అధ్యక్షతన జరిగాయి. కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలనే తపనతో జవాబుదారీతనంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. అనంతరం పరిటాలలో 838 మంది లబ్ధిదారులకు, కంచికచర్లలో 1,259 మంది లబ్ధిదారులకు పలు రకాల సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, జెడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, ఏఎంసీ మాజీ చైర్మన్ మార్త రజిని, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ చింతా రవీంద్రనాథ్, ఎంపీటీసీ సభ్యులు నన్నపనేని నరసింహారావు, మాడుగుల మధుబాబు, కర్ల రాధిక, ఉపసర్పంచి వేమా సురేష్ బాబు, అధికారులు, వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ పైలెట్ ప్రాజెక్టుగా పెనుగంచిప్రోలు

పెనుగంచిప్రోలు: గ్రామస్థాయిలో గ్రామీణ నీరు, పారిశుద్ధ్య కమిటీ, స్వయం సహాయక సంఘాలు, గ్రామాఖ్య సంఘాల భాగస్వామ్యంతో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి అందించాలనే ఉద్దేశంతో జలజీవన్ మిషన్ కార్యక్రమాలు చేపడుతోందని ప్రాజెక్టు డైరెక్టర్ బి.వీరస్వామి అన్నారు. గ్రామంలో గురువారం సర్పంచ్ వేల్పుల పద్మకుమారితో పాటు జలజీవన్ మిషన్ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ జలజీవన్ మిషన్‌కు సంబంధించి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా పెనుగంచిప్రోలును ఎంపిక చేశారన్నారు. ఏడాది కాలంలో గ్రామంలో ప్రతి ఇంటికీ కుళాయి అందిస్తామన్నారు. అనంతరం గ్రామాఖ్య సంఘాల ప్రతినిధులు, మహిళలతో సమావేశమై జలజీవన్ మిషన్ పనులు చేసేందుకు భాగస్వాములు అవ్వాలన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా గ్రామాన్ని ఎంపిక చేసినందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, కలెక్టర్ ఢిల్లీరావుకు సర్పంచ్ పద్మకుమారి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ప్రతినిధులు ఎస్‌కే సత్తార్, జలజీవన్ మిషన్ కో-ఆర్డినేటర్ రామకృష్ణ, నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్యామ్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వేల్పుల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

సురక్షతో ప్రజలకు మరింత చేరువ

- అల్లూరు, వెల్లంకి సచివాలయాలలో జగనన్న సురక్ష
- సర్టిఫికెట్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

వీరులపాడు: ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తున్నారని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అన్నారు. మండలంలోని అల్లూరు-1, వెల్లంకి గ్రామ సచివాలయాల పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంపులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు సంతోషంగా జీవనం సాగిస్తున్నారన్నారు. ముఖ్యంగా వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి వారి ఇళ్ల వద్దకే వెళ్లి పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు.



వెల్లంకి జగనన్న సురక్ష క్యాంపులో సర్టిఫికెట్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

ఏం చేసినా.. ప్రజా శ్రేయస్సుకే..

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టే ఏ పథకమైనా, ఏ కార్యక్రమమైనా ప్రజా శ్రేయస్సు కోసమేనని ఎమ్మెల్యే జగన్‌మోహనరావు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఇప్పటికే స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఆ కార్యక్రమాల కన్నా మెరుగ్గా ప్రజా సమస్యలు పరిష్కరించటంతో పాటు అర్హత ఉండి పథకాలు అందని వారిని గుర్తించి వారికి పథకాలు అందించేందుకే ప్రభుత్వం జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తోందని చెప్పారు. గత ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులకు సాధ్యం కాని రీతిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని కితాబిచ్చారు.

జగనన్న సురక్షలో ఉచిత సేవలు..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష క్యాంపులలో 11 రకాల ప్రభుత్వ సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు ఎమ్మెల్యే జగన్‌మోహనరావు తెలిపారు. ప్రజలు జగనన్న సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు ఆయన సర్టిఫికెట్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, సర్పంచ్‌లు హుసేన్‌బీ, బందెల రాణి, వైస్ ఎంపీపీ వేమూరి ఆదాం, ఎంపీటీసీ సభ్యులు అయిలూరి వెంకట్రావమ్మ, మోంద్రు బాయమ్మ, ఉప సర్పంచ్ అయిలూరి నర్సిరెడ్డి, తహసీల్దార్ ఆశయ్య నాయక్, పలువురు నాయకులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్‌లు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని చేరువ చేసేందుకే జగనన్న సురక్ష : ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేటఅర్బన్: అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. గురువారం పట్టణంలోని ఆనందసాయి ఆలయం సమీపంలో నరసింహస్వామి ఫంక్షన్ హాల్ వద్ద జరిగిన 13 వ సచివాలయం, మినీ బైపాస్‌లోని బుద్ధవిహార్ వద్ద జరిగిన 5 వ సచివాలయం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉదయభాను పాల్గొని పలువురు లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం అర్హులు ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే సదుద్దేశంతో దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్నమైన కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో కొత్త శకాన్ని ప్రారంభించారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, పట్టణ యూత్ అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు కుంచపు నారాయణ, దుర్గ గుడి డైరెక్టర్లు నంబూరి రవి, అల్లూరి భాస్కర్, సచివాలయాల పట్టణ కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, పలువురు కౌన్సిలర్లు, పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాల ముంగిటకు పాలన



లింగాల(వత్సవాయి): సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకు పాలన తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదేనని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాలలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పోచవరం గ్రామంలోని పేదలకు ఇంటిస్థలాల పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ చెన్నారావు, తహసీల్దార్ వైకుంఠరావు, జెడ్పీటీసీ యేశపోగు దేవమణి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గాదెల రామారావు, గ్రామ అధ్యక్షుడు కనకచందర రావు, మండల జేసీఎస్ కన్వీనర్ లేళ్ల నాగేంద్రరెడ్డి, సర్పంచ్ హరికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నందిగామ: రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. నందిగామ మండలం మాగల్లు గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి గురువారం రాత్రి ఆయన హాజరయ్యారు. గ్రామస్తులకు మంజూరైన పలు సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రూ.75 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వలంటీర్లను సత్కరించారు. ఆయా కార్యక్రమాలలో కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కామినేని రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీగా ఎన్నికైన రమాదేవికి అభినందన



నూతన ఎంపీపీ రమాదేవిని అభినందిస్తున్న ప్రభుత్వవిప్ ఉదయభాను

వత్సవాయి: మండల పరిషత్ నూతన అధ్యక్షురాలిగా మండలకేంద్రం వత్సవాయి - 2 ఎంపీటీసీ సభ్యురాలు కొలుసు రమాదేవి ఎన్నికయ్యారు. గతంలో పనిచేసిన అధ్యక్షుడు చెంబేటి వెంకటేశ్వర్లు అకాలమరణం చెందడంతో ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొత్తం 18 సభ్యులుండగా వారిలో ఒకరు రాజీనామా చేయగా, ఒకరు మరణించారు. 12 మంది సభ్యులు రమాదేవికి మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పాల్గొని నూతన ఎంపీపీ రమాదేవిని అభినందించారు. తొలుత ఎంపీపీగా పనిచేసి మరణించిన చెంబేటి వెంకటేశ్వర్లుకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. నూతన ఎంపీపీ రమాదేవి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎంపీపీ పదవిని అప్పగించిన ఎమ్మెల్యే ఉదయభానుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల ప్రత్యేకాధికారి ఎస్.సత్యనారాయణ, ఎంపీడీవో సీహెచ్ చెన్నారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కాటేపల్లి రవి రామలక్ష్మి, కొలికిపోగు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ యేశపోగు దేవమణి, వత్సవాయి సర్పంచ్ భూక్యా సీతమ్మ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గాదెల రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారంజకంగా ప్రభుత్వ పాలన



వలంటీర్లను సత్కరించిన విప్ ఉదయభాను, పక్కన అధికారులు, ప్రజాప్రతినిధులు

సుబ్బాయిగూడెం(పెనుగంచిప్రోలు): రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజకంగా పాలన సాగిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. స్థానిక సచివాలయం వద్ద గురువారం సుబ్బాయిగూడెం, కొళ్లికూళ్ల సర్పంచ్‌లు పాపినేని వెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ కిషోర్ అధ్యక్షతన జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్క సచివాలయం పరిధిలోనే 1100 ధ్రువీకరణ పత్రాలు ఇవ్వటంలో కృషి చేసిన వలంటీర్లు, సచివాలయ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. సుబ్బాయిగూడెం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఓవర్‌హెడ్‌ట్యాంక్, సీసీ రోడ్లు, కొళ్లికూళ్ల గ్రామంలో సీసీ రోడ్లకు అవసరమైన నిధులు మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, తహసీల్దార్ కె.లక్ష్మీకల్యాణి, ఎంపీడీఓ ఎస్వీ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వూట్ల నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు వెల్ది ప్రభాకర్, సొసైటీ అధ్యక్షుడు కోనంగి ముక్కంటి, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, ఏఎంసీ డైరెక్టర్ తమ్మిశెట్టి సోమయ్య, ఎస్సీ నాయకులు బెజవాడ శ్రీనివాసరావు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

గడపగడపతో ప్రజల చెంతకు

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

కొణతాలపల్లి(వీరులపాడు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల చెంతన ఉండే అవకాశాన్ని కల్పించాలని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. మండలంలోని కొణతాలపల్లి గ్రామంలో గురువారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించటంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తేదీల క్యాలెండర్‌ను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ ఏ గ్రామంలో ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు ఆత్మీయ స్వాగతం పలుకుతున్నారని ఎమ్మెల్యే జగన్‌మోహనరావు అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని కొనియాడారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు, ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని, రానున్న అసెంబ్లీ ఎన్నికలలో సైతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నువ్వుల విశ్వనాథం, సర్పంచ్ నంద్రు సౌజన్య, ఎంపీటీసీ సభ్యురాలు అయిలూరి వెంకట్రావమ్మలు పాల్గొన్నారు.



కొణతాలపల్లి గడపగడపలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు




పెనుగంచిప్రోలు: స్థానిక కేవీఆర్ జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదివి ఉన్నత మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించారని హెచ్‌ఎం కె.జలజ గురువారం తెలిపారు. రేగండ్ల నాగత్రిశూల్ నూజివీడులో, బాడిశ తరుణశ్రీ ఒంగోలు క్యాంపస్‌లో సీట్లు సాధించారన్నారు. ఆ ఇద్దరు విద్యార్థులను హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

పవన్ కల్యాణ్‌పై చర్యలు తీసుకోవాలి

అనిగండ్లపాడు(పెనుగంచిప్రోలు): వలంటీర్ వ్యవస్థ గురించి జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై మహిళా కమిషన్ చర్యలు తీసుకోవాలని వలంటీర్లు డిమాండ్ చేశారు. గ్రామంలో గురువారం పవన్ కల్యాణ్ చిత్రపటాలు పట్టుకుని నిరసన వ్యక్తం చేసి ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోమన్నారు. చంద్రబాబు డైరెక్షన్‌లో ప్రభుత్వంపై, తమపై విషం కక్కుతున్న పవన్ కల్యాణ్‌కు వచ్చే ఎన్నికల్లో కూడా ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.


తిరుపతమ్మకు సారె సమర్పణ



ఆషాఢమాసం సందర్భంగా గ్రామంలో ఉన్న శ్రీతిరుపతమ్మవారికి గురువారం మండలంలోని లింగగూడెం, ముచ్చింతాల, జగ్గయ్యపేట పట్టణానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సారె సమర్పించి బోనాలు చెల్లించారు. వీరికి ఆలయం వద్ద ఈఓ కె.రమేష్‌నాయుడు, చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, పాలకవర్గ సభ్యులు, అధికారులు స్వాగతం పలికారు.

– పెనుగంచిప్రోలు

అమ్మవార్లకు ఆషాఢసారె



సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నందిగామ పట్టణంలోని పలు ఆలయాలలోని అమ్మవార్లకు గురువారం ఆషాఢసారె సమర్పించారు. స్థానిక రైతు పేటలోని సత్య సాయి మందిరం నుంచి మేళ తాళాలతో భక్తులు ఆషాఢసారెలను పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలోని సుఖ శ్యామలాంబ అమ్మవారికి, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి, మరిడి మహాలక్ష్మి అమ్మవార్లకు సారెను సమర్పించారు.

– నందిగామ

అభివృద్ధి చేసే వారికి అండగా ఉండండి

ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామటౌన్: అభివృద్ధి చేసిన ప్రజా ప్రతినిధులకు, మంచి చేసిన ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిచి మద్దతు పలకాలని శాసనమండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ అన్నారు. నందిగామ పట్టణంలోని తొమ్మిది, 10 వార్డుల పరిధిలోని ఐదవ సచివాలయం, మండలంలోని ఐతవరం గ్రామ సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంపులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో మూడు దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న టీడీపీ చేయలేని అభివృద్ధిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు నాలుగేళ్లలో చేసి చూపించారన్నారు. నందిగామ నియోజకవర్గాన్ని మాజీ మంత్రి దేవినేని వెంకట రమణ తరువాత ఆ స్థాయిలో అభివృద్ధి చేసింది తామేనని అరుణకుమార్ అన్నారు. ఈ నాలుగేళ్లలో నందిగామకు రెవెన్యూ డివిజన్, కేంద్రీయ విద్యాలయం, వ్యవసాయ పరిశోధనా కేంద్రం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రెండు అర్బన్ హెల్త్ సెంటర్‌లు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయటంతో పాటు శివాలయం అభివృద్ధి, సీఎం రోడ్డు, చందర్లపాడు, రామన్నపేట రోడ్ల విస్తరణ అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. ముఖ్యంగా ఇంటింటికీ తాగునీటిని అందించేందుకు కుళాయి ఏర్పాటు పనులు జరుగుతున్నాయని తెలిపారు. రూ.15 కోట్లతో డ్రైన్‌లు నిర్మించి మురుగు నీటి పారుదలకు శాశ్వత పరిష్కారం చూపామని తెలిపారు. త్వరలోనే 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందని చెప్పారు. అనంతరం ఆయన పలువురు లబ్ధిదారులకు సర్టిఫికెట్‌లు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జయరాం, ఏఈ ఫణిశ్రీనివాస్, కౌన్సిల్ సభ్యురాలు విశ్వనాథపల్లి వాణి, కోలేటి నాగరాణి, వైఎస్సార్ సీపీ పట్టణ, మండల కన్వీనర్‌లు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మంచాల చంద్రశేఖర్, కృష్ణబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ వీసం దుర్గారావు, వైస్ ఎంపీపీ అన్నం పిచ్చయ్య, సర్పంచ్ నాయుడు ఉదయలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు, వలంటీర్‌లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



నందిగామలో జగనన్న సురక్ష క్యాంపులో సర్టిఫికెట్‌లు అందజేస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

లైంగిక దాడి ఘటనపై కేసు

పెనుగంచిప్రోలు: మండలంలోని ముచ్చింతాల గ్రామానికి చెందిన వివాహిత భర్త చనిపోవటంతో కొంతకాలంగా తల్లి వద్ద ఉంటోంది. ఈ క్రమంలో గత నెల 29న గ్రామానికే చెందిన తాళ్లూరి చందు ఇంట్లో ఎవరూ లేని సమయంలో తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని వివాహిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ దుర్గాప్రసాద్ తెలిపారు. గురువారం నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచినట్టు చెప్పారు.

సవరణ

ఈ 24-06-2023 సాక్షి దినపత్రిక నందిగామ డివిజన్‌లో ప్రచురితమైన M/s. Shriram Finance Ltd. విజయవాడ ... M/s. Shriram Finance Ltd ... M/s. Shriram City Union Finance ... M/s. Shriram Finance Ltd ... T.V.N. ..., విజయవాడ.